క్లుప్తంగా

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో గల శ్రీదత్తకోటిలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఆదిదంపతులైన శివ పార్వతుల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతులకు అర్చకులు తలంబ్రాలు పోయగా ఆడపడులు అమ్మవారికి వడిబియ్యం పోశారు. ఆలయంలో జరుగుతున్న కల్యాణాన్ని తిలకించేందుకు కొత్తకోట, కానాయపల్లి, పాలెం, నిర్వేన్ గ్రామాల భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా భక్తులు కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ



మదనాపురం: మండలంలోని కొత్తపల్లి సమీపంలో శుక్రవారం మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడి నీళ్లు వృథాగా పోతున్నాయి. ఎరగ్రట్టు నుంచి మండలంలోని ఆయా గ్రామాలకు నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడిందని మిషన్ భగీరథ ఏఈ తెలిపారు. లీకేజీకి సంబంధించిన మెటీరియల్ తెప్పించామని శుక్రవారం రాత్రి వరకు లీకేజీ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు.

కేటీఆర్‌కు చిత్రపటం బహూకరణ



అమరచింత: మంత్రి కేటీఆర్ చిత్రాన్ని తన దైన శైలిలో గీసి ఆయనకే నేరుగా అమరచింతకు చెందిన విద్యార్థి నామల ప్రవళిక శుక్రవారం అందించింది. ఈమేరకు విద్యార్థి ప్రవళికను మంత్రి అభినందించారు. చిత్రకళలో రాణించి మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈమేరకు విద్యార్థిని మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ఎందరో దేశ నాయకులు చిత్రపటాలను గీశానని, వీటితో పాటు ప్రస్తుత రాజకీయ నాయకులు, ముఖ్య మంత్రుల చిత్రాలను వేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో ప్రవళిక తండ్రి నామల రవి ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెబ్బేరు రూరల్: మండలంలోని బూడిదపాడుకు చెందిన బోయ పవన్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందాడు. స్థానిక నాయకులు విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రూ.10 వేలు పంపించారు. మండల నాయకులు గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి, రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులుగౌడ్, హరిశంకర్ రెడ్డి, వెంకటేష్‌సాగర్, రాములు యాదవ్, ఎండీ షకీల్, వెంకట్రామరెడ్డి పాల్గొన్నారు.

రాజశ్యామల యాగం



కొల్లాపూర్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన రాజశ్యామల యాగం శుక్రవారం పూర్ణాహుతితో ముగిసింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. హోమ గుండంలో దేవతామూర్తులకు పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కాంక్షిస్తూ యాగం నిర్వహించినట్లు వివరించారు. నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, కద్దాల కృష్ణ, రోజారమణి, భరత్‌చంద్ర, సాయికృష్ణగౌడ్, కాశీపురం మహేష్, పదర భీమేష్, అన్వేష్ పాల్గొన్నారు.

మాల పోచమ్మ బోనాలు

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోలులో శుక్రవారం అంబేడ్కర్ కాలనీవాసులు మాల పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నైవేద్యం సమర్పించి నైవేద్యం సమర్పించారు. ప్రతి సంవత్సరం మాల పున్నమి రోజు అమ్మవారికి మొక్కలు చెల్లించడం ఆలవాయితీ అని గ్రామస్తులు పేర్కొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

అమరచింత: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఆయూబ్‌ఖాన్ అన్నారు. పట్టణంలోని నాల్గో, ఐదో వార్డుల్లో విష జ్వరాల బారిన పడిన ప్రజలు ఆస్పత్రులకు చేరుతున్నారని, వీటి నుంచి తమకు తాము కాపాడుకునేందుకు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉమ్మడి మండలాల వైద్యాధికారి డాక్టర్ శరత్ ఆదేశాలతో పట్టణంలోని ఆయా వార్డుల్లో శుక్రవారం ఆరోగ్య విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిల్వ నీటిని కాకుండా రోజు వారీగా కుళాయిల ద్వారా వచ్చే నీటిని వినియోగించాలన్నారు. నిల్వ నీటి తొట్లల్లో లార్వాలు వృద్ధి చెంది దోమల వ్యాప్తి పెరిగి విష జ్వరాలు, డెంగ్యూ ప్రబలే అవకాశం ఉందన్నారు. ఆయా వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో బ్రీడింగ్ చెక్కర్ విజయ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలకు దూరంగా ఉంటారని వైద్య సిబ్బంది గ్రామస్తులకు సూచించారు. మండలంలోని రేమద్దుల, శాగాపూర్ గ్రామాల్లో డ్రై డే లో భాగంగా శుక్రవారం పర్యటించారు. గ్రామాల్లో పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ, కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధులు,



అమరచింతలో మురుగు నీటికుంటలో దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్న అధికారులు

దోమలు వృద్ధి చెందకుండా,, క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిల్వ నీటిలో దోమల నివారణ మందులను కలిపారు.

క్రమం తప్పకుండా మందులు వాడాలి

టీబీ వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే రోగం నయం అవుతుందన్నారు. 2 వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గు, జ్వరం, తెమడలో రక్తం పడటం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే తెమడ పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని సూచించారు. వ్యాధి సోకిన వారు బయట తిరగకూడదని, ఉమ్మరాదన్నారు. వ్యాధి పూర్తిగా నయమయ్యే వరకు పౌష్టి



రేమద్దులలో..

కాహారం కోసం ప్రభుత్వం నెలకు రూ.500 అందిస్తుందని తెలిపారు. మరుగుదొడ్లను వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంచందర్, శాంతమ్మ, సుమిత్ర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సింగిల్‌విండో ధ్యేయం

పాన్‌గల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా సింగిల్‌విండో పనిచేస్తుందని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో సీఈఓ భాస్కర్‌గౌడ్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచడంతో పాటు వారికి పంట రుణాలను సకాలంలో అందిస్తున్నామన్నారు. పంట రుణాలు మాఫీ అయిన 25 మంది రైతులకు నూతన రుణాలను పంపిణీ చేశారు. దీంతో పాటు సింగిల్ విండో ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి విండో అభివృద్ధికి తమ వంతు



మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి

తోడ్పాటునందించాలన్నారు. మార్చి 30, 2023 నుంచి సెప్టెంబర్ 28, 2023 వరకు జమ ఖర్చులు, 2023–2024 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ఆమోదించారు. సమావేశంలో విండో వైస్ చైర్మన్ కుర్వ బాలయ్య, ఎంపీటీసీ హైమావతి, విండో డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆహారం వృథా చేయొద్దు

అమరచింత: పట్టణంలోని ప్రజలు తమ ఇళ్లలో రోజువారీగా తయారు చేసుకుంటున్న ఆహారం మిగిలితే వాటిని వృథాగా పారవేయకుండా తిండి లేని వారికి అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ కోరారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో ఫుడ్ వేస్టేజీపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాహ శుభకార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలలో ఆహారం మిగిలితే వాటిని మున్సిపాలిటీ కార్మికులకు తెలియచేయా



ఫుడ్ వేస్టేజీపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

లని, వాటిని తీసుకెళ్లి ఆహారం కోసం పరితపిస్తున్న వారికి అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, కమిషనర్ మహమ్మద్ ఖాజ తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత

పాన్‌గల్: మండల కేంద్రానికి చెందిన రాజశేఖర్‌కు సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని శుక్రవారం బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాముయాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి మెరుగైన వైద్య కోసం సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా సహాయం అందించాలని కోరగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ఎల్‌ఓసీని మంజూరు చేయించారన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తకు ఆర్థికసాయం

మండలంలోని కేతేపల్లిలో బీఆర్‌ఎస్ కార్యకర్త ఎర్ర వెంకటయ్య బ్రెయిన్ స్ట్రోక్‌తో శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 15



ఎల్‌ఓసీ అందజేస్తున్న రాముయాదవ్

వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, బీరయ్య, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, హన్మంతురెడ్డి, బీరయ్య, రామకృష్ణ, మల్లేష్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెబ్బేరు రూరల్: వనపర్తి మండల సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ కిచ్చారెడ్డి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

వీపనగండ్లలో..

వీపనగండ్ల: మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం 11 గంటలకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కతలప్ప తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

ఆత్మకూర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైద్యశాఖ సూపరింటెండెంట్ డాక్టర్ హరినారాయణ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్‌లోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య మేళాలో స్త్రీ, గర్భ సంబంధిత, శిశువులు, చెవి, ముక్కు, గొంతు, కళ్లు, మానసిక, ఇతర ఎనిమిది రకాల వ్యాధులకు సంబంధించి 253 మంది రోగులకు వైద్య చికిత్స అందించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ, శస్త్ర చికిత్సల ద్వార ప్రసవాలు నిర్వహించి కేసీఆర్ కిట్లను అందజేయడంతో పాటు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నగదును అందింస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్, వైద్యులు పుష్పలత, శ్రీనివాస్‌చౌదరి, హరిసాగర్, రాకేష్, శంక్రునాయక్, అంబూజ, శరత్‌చంద్ర, నారాయణరెడ్డి, నిస్సార్‌అహ్మద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం



అమరచింతలో మాట్లాడుతున్న జలంధర్‌రెడ్డి

అమరచింత: కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కుటుంబపాలనతో ప్రజలు విసిగిపోయారని, సంక్షేమ పథకాలు అందక ఆందోళన బాట పడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు మదిరెడ్డి జలేంధర్ రెడ్డి, నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్ కడారి జంగయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని నరాల నారాయణ ఇంట్లో ఏర్పాటు చేసిన మండల స్థాయి బీజేపీ నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్‌లో జరిగే ప్రధాని మోదీ సభకు నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మోదీ పాలనలో రాష్ట్రానికి రూ.వేల కోట్లు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత నిధులుగా ప్రచారం చేసుకుంటున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంతో పాటు రైల్వేలైన్ల అనుసంధాన కార్యక్రమాలను ప్రారంభించేందుకు ప్రధాని వస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రూ.73 వేల కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు చేప్పనున్నారని, రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో నియోజక వర్గ ప్రభారి బొక్క బాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు యాదగిరిరెడ్డి, మరాఠి అశోక్, నరాల నారాయణ, మేర్వరాజు, క్యామ భాస్కర్, మేర్వ అనిల్, శ్రీనివాస్ యాదవ్, సిద్ధురాములు తదితరులు పాల్గొన్నారు.

బూత్‌కమిటీల బలోపేతానికి కృషి

ఖిల్లాఘనపురం: జిల్లాలోని ప్రతి గ్రామంలో బూత్ కమిటీలను బలోపేతం చేయడం వలన బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే అవకాశం ఉటుందని బీజేపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బుడ్డన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి అధ్యక్షతన మండల కమిటీలు, బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రాలను బలోపేతం చేసినప్పుడే పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడు, మండల కార్యదర్శులు అంజనేయులు ముదిరాజ్, శివశంకర్, ఆశన్న, రవినాయక్, సత్యనారాయణ, ఈదమ్మ, గోపి, రాంచంద్రయ్య, గోపాల్‌రెడ్డి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల నిర్వహణపై గ్రామసభ



పాన్‌గల్: మండలంలోని శాగాపూర్‌లో నిర్వహించిన ఉపాధి పనులపై శుక్రవారం సామాజిక తనిఖీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌పీ సత్యనారాయణ మాట్లాడుతూ 13వ విడత సామాజిక తనిఖీలో భాగంగా 2022 జనవరి నుంచి 2023 మార్చి వరకు గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులపై ఖర్చు నిధులపై ఆడిట్ నిర్వహించి దానికి అనుగుణంగా గ్రామసభ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఆడిట్, గ్రామ సభల అనంతరం మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక యాదవ్, ఆడిట్, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి టౌన్: ఎస్‌జీటీయూ (సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం) సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ వద్ద మంత్రి కేటీఆర్‌కు ఎస్‌జీటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌జీటీయూ రాష్ట్ర కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, రవి రాజు, జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు ప్రకారం ఎస్‌ఏ భాషాపండితులు, పీడీ పోస్టులకు అర్హులైన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఏపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎస్‌జీటీలకు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, పీఎస్, యూపీఎస్‌లో ప్రతి తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని, అన్ని పాఠశాలలో సర్వీస్ పర్సన్లను నియమించాలని కోరారు.

పెబ్బేరు రూరల్: తమ సమస్యలు పరిష్కరిస్తూ, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు, పంచాయతీ, మున్సిపల్ కార్మికులు శుక్రవారం జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వచ్చిన మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కాన్వాయ్ వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట వద్దకు వచ్చే సరికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీక్షా శిబిరాల వద్ద ఆగిన మంత్రి కేటీఆర్‌కు వారు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. కేటీఆర్ మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోపాలకృష్ణ, బొబ్బిలి నిక్సన్, ఆర్యన్ రమేష్, రాము, మదిలేటి, మండ్ల రాజు, శారద, నారాయణమ్మ, కవిత, రాధ, భాగ్య, సుమతి, అరుణ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటకు సస్యరక్షణ చర్యలు

వీపనగండ్ల: రైతులు వేసుకున్న వేరుశనగ పంటలపై ముందస్తు సస్యరక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అధిక దిగుబడులను పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పుల్గర్‌చర్ల శివారులో సాగు చేసిన వేరుశనగ పంటలను ఆయన పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా వేరుశనగ పంటలలో మొలక కుళ్లు తెగులు, ఆకుమచ్చ తెగులు వ్యాపించి మొక్కలు ఎండిపోతాయని, శనగ పచ్చ పురుగు, లద్దె పురుగుల వల్ల పంటలను కాపాడుకు



నేందుకు వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

సుస్థిర వ్యవసాయంపై అవగాహన

పెద్దకొత్తపల్లి: మండలంలోని ముష్టిపల్లిలో అడవితల్లి ఉత్పత్తిదారుల సంస్థ రెండో సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రైతు వేదికలో సుస్థిర వ్యవసాయంపై అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. అడవితల్లి కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి చంద్రకల్, ముష్టిపల్లి గ్రామాల రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ లింగస్వామి మాట్లాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పంటల సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బాల్‌నర్సింహ, బంగారమ్మ, కురుమయ్య, ఎంపీటీసీలు, ఖాజా, ఇందిర ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం



నిమజ్జన కార్యక్రమంలో కోలాటం ఆడుతున్న మహిళలు

ఆత్మకూర్: భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణనాథులను నిమజ్జనం శుక్రవారం రాత్రి పట్టణంలో వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాజీనగర్ కాలనీతో పాటు ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసి ఐదు భారీ గణనాథుల లడ్డులను భక్తులు వేలంలో దక్కించుకున్నారు. అనంతరం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడుమ కాల్వలో వినాయకుల నిమజ్జనం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్, విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్, జిల్లానాయకుడు గడ్డమీది శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్‌ఐ నరేందర్



ఆధ్వర్యంలో పకడ్బందీగా చర్యలు చేపట్టారు.

జనసంద్రమైన వనపర్తి



రాజీవ్‌చౌక్‌లో రద్దీ ఇలా..

వనపర్తి టౌన్: మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం ట్రాఫిక్ జామ్‌తో ప్రధాన రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. ఎటు చూసిన జన సందోహం, బస్సులు, ఆటోలు, జీపుల్లో వచ్చిన జనంతో రహదారులు రద్దీగా కనిపించాయి. వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కర్నూల్ రోడ్డు, గోపాల్‌పేట, పాన్‌గల్ రూట్లల్లో ట్రాఫిక్ స్తంభించింది. మంత్రి సభ ముగిసిన తర్వాత కర్నూల్ రోడ్డులో సమస్య మరీ తీవ్రంగా కావడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యేందుకు గంటల తరబడి సమయం పట్టింది. దీనికి తోడు అన్ని ప్రధాన రహదారుల్లో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి ఉండటం సమస్యకు మరో పెద్ద అవాంతరంగా మారింది.

తగ్గిన ఆర్టీసీ సర్వీసులు

మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కేంద్రం నుంచి వివిధ రూట్లకు ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సులను బీఆర్‌ఎస్ నాయకులను సభకు తరలించేందుకు బుక్ చేసుకోవడంతో రోజు వారీ కంటే సర్వీసులు తగ్గాయి. సుమారు 4 గంటల పాటు మంత్రి కేటీఆర్ పర్యటన జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండానే ఉండడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆర్టీసీ అధికారులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాదాపుగా చాలా రూట్లలో బస్సులను నిలిపివేశారు. ఎన్ని బస్సులను కేసీఆర్ సభకు కేటాయించారనే దానిపై డిపో అధికారులు స్పష్టతను ఇవ్వలేదు.



పాలిటెక్నిక్ కళాశాల వద్ద..

పటిష్ట బందోబస్తు

మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జిల్లా కేంద్రాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మంత్రి ఎక్కడెక్కడ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలో అక్కడ పోలీస్ సిబ్బందిని నియమించడంతో పాటుగా ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. బందోబస్త్‌లో భాగంగా అధికారికంగా 300 మంది పోలీసులకు విధులు కేటాయించినట్లు చెబుతున్నప్పటికీ అనాధికారికంగా ఈ సంఖ్య మూడు రెట్లు ఉంటుందని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శన

కేటీఆర్ సభను పాలిటెక్నిక్ ప్రాంగణంలో ఉన్న ప్రజలే కాకుండా ప్రధాన రహదారుల గుండా ఉన్న ప్రజలు సైతం తిలకించేందుకు ఎల్‌ఈడీ ప్రొజెక్టర్లను ఏర్పాటు చేశారు. దీంతో సభలోకి వెళ్లలేని జనమంతా ఆరు బయట ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ల ద్వారా సభను వీక్షించారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

గోపాల్‌పేట: అనారోగ్యంతో ఓ వ్యక్తి గోపాల్‌పేట బస్టాండులో మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. గోపాల్‌పేటకు కొన్నేళ్ల క్రితం తాడూరు మండలం ఐతోలుకు చెందిన కర్రెమ్మ, ఆమె కొడుకు సాయిలు (45) బతుకుదెరువు కోసం వచ్చారు. కొంతకాలంగా సాయిలు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గురువారం రాత్రి గోపాల్‌పేట బస్టాండులో తల్లి కర్రెమ్మ, సాయిలు నిద్రించారు. తెల్లవారేసరికి సాయిలు మరణించాడు.